నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
గురువారం 24 అక్టోబర్ 2024 www.navatelangana.com

వృధాగా మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-మునిపల్లి : మండలంలోని అంతారం గ్రామ శివారులో పీర్లగట్టు సమీపంలో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కంకోల్ నుంచి అంతారం, పెద్ద చెల్మెడా గ్రామాలకు వెళ్లే మిషన్ భగీరథ ప్రధానమైన పైప్ లైన్ నుంచి నీరు వృధా పోతు సుమారుగా కిలోమీటర్ వరకు నీరు ప్రవహిస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. అసలే కింది గ్రామాలకు అరకొర నీరు వస్తుందని, ఇలా నీరు వృధాగా పోతే తమ గ్రామాల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామాలకు విడవాల్సిన మంచినీరు వృధాగా విడుస్తున్నారని అంతారం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన జహంగీర్ తమ గ్రామంలో త్రాగడానికి నీరు సరిగా రాదు కాని ఇలా వృధాగా నీరు వదిలేస్తున్నారన్నారు. రాబోయేది వేసవికాలం వేసవి కాలంలో నీటి ఎద్దడి గ్రామాలు ఎదుర్కోకూడదంటే నీరు వృధా పోకుండా చూడాలని కోరుతున్నారు. ఈ లీకేజ్ వల్ల క్రింది గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వెళ్లాక ఇబ్బందులు పడుతున్నారు. వృధా పోతున్న నీరు రోడ్డు మొత్తం కిలోమీటర్ల మేరకు నీరు ప్రవహిస్తుందని, అధికారులు ఇప్పటికైనా నీరు వృధా పోకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిమ్జ్ భూములివ్వమని భూ బాధితుల నిరసన

నవతెలంగాణ-న్యాల్‌కల్



నిమ్జ్‌కు భూములు ఇవ్వమని గణేష్ పూర్ గ్రామంలో భూబాధితులు అధికారుల ముందు నిరసన చేపట్టారు. గణేష్ పూర్ గ్రామంలో నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డీఓ రాజు, తహసిల్దార్ భూపాల్ నిమ్జ్ భూసేకరణ కొరకు గ్రామసభ నిర్వహించారు. రైతులు నిమ్జ్ పట్టా భూముల నష్టపరిహారం అధికంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు మాత్రం ఇచ్చేది లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భూమికి బదులు భూములు ఇవ్వాలని నిమ్జ్ , రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల అభిప్రాయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. అధికారులు తహశీల్దార్ భూపాల్ , ఉప తహశీల్దార్ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు......

నట్టేట ముంచిన కేసీఆర్ ఫాంహౌజ్‌ను ముట్టడిస్తాం



- మల్లన్న సాగర్ నిర్వాసితుల ఉసురు ఊరికే పోదు.
- మాజీ మంత్రి హరీష్ రావు, ప్రతాప్ రెడ్డిలపై భగ్గుమన్న నిర్వాసితులు.
- తమ సమస్యలను హరీష్ రావు పట్టించుకోలేదని ఆగ్రహం.
- తమ సమస్యల పరిష్కారానికి కేసీఆర్ చొరవ చూపాలని డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల ఉసురు ఊరికే పోదని, తమ సమస్యలను పలు మార్లు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని భూనిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవా రం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పచ్చటి పంటలు పండే భూములు లాక్కొని నిండా ముంచిన కేసీఆర్ ఫాంహౌజ్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ నిర్వాసిత గ్రామాల ప్రజా సమస్యలు పట్టించుకోవాలని స్పష్టం చేశారు. కన్నబిడ్డల్లా చూసుకుంటామని మాయ మాటలతో తమ భూములు లాక్కొని బతుకులు ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల అధికారంలో ఉండి న్యాయం చేయకుండా ఆ పాపాన్ని కాంగ్రెస్‌పై మోపడం సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు? అధికారం ఉన్న సమయంలో మాట మాట్లాడని హరీష్ రావు దేశంలో ఎక్కడా లేనివిధంగా నష్టపరిహారం చెల్లించామని చెప్పడం సిగ్గుచేటన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజల పేరుతో దోచుకున్న డబ్బుకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. తమ గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించి ఇప్పుడు దారి ఖర్చుల కోసం రూ. 50 వేలు ఇచ్చామని చెప్పడం ఏమిటని ఆరోపించారు. ఉనికి కోసం అబద్ధపు, తప్పుడు ప్రచారం చేయొద్దని హితవు పలికారు. నలుగురికి అన్నం పెట్టే రైతులం... కాగా ప్రస్తుతం పూట గడువని పరిస్థితుల్లో ఉన్నామని కంటతడి పెట్టారు. దిక్కులేని వాళ్ల కు ఆ దేవుడే దిక్కని కాలం వెల్లదీస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయితే మూసికి మల్లన్న సాగర్‌కు ముడిపెట్టి రాజకీయాలు చేయడం కాకుండా, కేసీఆర్, హరీష్ రావులు ముంపు గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. తమ బ్రతుకులు భారంం చేసిన బీఆర్ఎస్ నేతలు, బ్రోకర్లు, అధికారులు తమ జోలికి వస్తే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మల్లన్న సాగర్ పేరుతో వందల కోట్లు దుర్వినియోగం చేశారని, తమకు సంబంధం లేకుండా నిధులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కేసీఆర్ తమ సమస్యలు పట్టించుకోకుండా హరీష్ రావు, ప్రతాపరెడ్డి మాట్లాడడం ఏమిటని నిలదీశారు. తమ సమస్యల పరిష్కారానికి కేసీఆర్ ముందుకు వస్తే స్వాగతిస్తామని, అందుకు భిన్నంగా ఎవరు వేలుపెట్టినా ఊరుకోమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నర్సింహా రెడ్డి, తోగుట మాజీ పిఏసిఎస్ చైర్మన్ కురకుల మల్లేశం, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్, పల్లె పహాడ్ మాజీ ఉపసర్పంచ్ రమేష్, స్వామి, రాములు, లక్ష్మణ్, లస్కర్ సత్తయ్య, మల్లేశం, ధర్మారెడ్డి, లక్ష్మాపూర్ సత్తయ్య, శ్రీహరి, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో పీసీబీ కమిటీ తనిఖీలు

నవతెలంగాణ-జిన్నారం

మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలో గతంలో రసాయన జలాలను సేవించి 15 పశువులు మృతి చెందిన నేపథ్యమై బుధవారం పీసీబీ ప్రత్యేక కమిటీ పలు రసాయన పరిశ్రమలు తనిఖీలు నిర్వహించింది. రసాయన జలాలు సేవించి మృత్యువాత పడ్డ గేదెల అంశంలో గ్రామస్తులు అప్పట్లో రాష్ట్ర పీసీబీ అధికారులను స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు బుధవారం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని అయ్యమ్మ చెరువుపై భాగంలో ఉన్న పలు రసాయన పరిశ్రమలను తనిఖీ చేశారు. పరిశ్రమల్లో రసాయన వ్యర్థాలను పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. బాధ్యులైన పరిశ్రమలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పీసీబీ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామస్తులు పాల్గొన్నారు.

గొర్రెలపైకి దూసుకెళ్లిన టిప్పర్

19 గొర్రె పిల్లలు మృత్యువాత

పలు గొర్రెలకు గాయాలు



నవతెలంగాణ-జోగిపేట

గొర్రెల మందపై టిప్పర్ వాహనం దూసుకెల్లడంతో 19 గొర్రె పిల్లలు మృత్యువాత పడగా, పలు గొర్రెలకు గాయాలైన ఘటన బుధవారం సాయంత్రం అందోలు మండల పరిధిలోని సంగుపేట వద్ద నాందేడ్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కొన్ని గొర్రెలు నుజ్జు నుజ్జు కాగా మరి కొన్ని కదులుతూ విలవిల కొట్టుకుంటూ అక్కడిక్కడే మృతి చెందాయి. నారాయణపేట జిల్లా గొర్రెల మేత కోసం కొద్ది రోజులుగా రోడ్డు వెంట వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గొర్రెల ఖరీదు సుమారుగా రూ.80 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని కాపర్లు కోరుతున్నారు. విషయం తెలిసిన జోగిపేట ఎస్ఐ పాండు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాధం జరిగిన తీరును పరిశీలించారు. ఇప్పటివరకు ఎటువంటి పిర్యాదు అందలేదని తెలిపారు.

వీధి కుక్కల దాడిలో 12 గొర్రెలు మృత్యువాత

కాపాడాలని గ్రామస్తుల విజ్ఞప్తి

బాధిత కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

గొర్రెల కొటంపై వీధి కుక్కల దాడిలో తూపతి కృష్ణకు చెందిన 12 గొర్రెలు మృత్యువాత చెందడం కుటుంబ సభ్యులను ఒక్కసారిగా కలచివేసిన ఘటన గుమ్మడిదల గ్రామంలో చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పశు వైద్య అధికారిని డాక్టర్ అరుణతో పాటు పార్టీ స్థానిక నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో వీధి కుక్కలు విపరీతంగా ఉన్నాయని వాటిని సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వాటి వల్ల ప్రధాన రోడ్లలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఎందరో అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ సమస్య ఉందని జిల్లా ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్రాంరెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, యాదగిరి, సీజీఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ర్యాలీ



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంతో పాటు హైదరాబాద్, సదాశివపేట జహీరాబాద్‌లలో జరిగిన పలు సంఘటన నిరసనగా జహీరాబాద్‌లో ఒక వర్గానికి చెందిన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ భవాని మందిరం నుంచి ప్రారంభమై రాజేష్ పెట్రోల్ పంప్ వరకు కొనసాగింది. ర్యాలీ కొనసాగుతుండగా తెరచి ఉన్న వైన్ షాప్‌పై ర్యాలీలోని కొంతమంది దాడి చేశారు. అక్కడ ఉన్న నీళ్ల బాటిల్స్ ప్యాకెట్లను రోడ్డుపై పడవేశారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలో నూతనంగా బుధవారం ప్రారంభం కానున్న స్టార్ లైట్ హోటల్ యజమానులు రంగులు అద్దుతున్న సమయంలో ర్యాలీ నిర్వహిస్తున్న అల్లరి మూకలు హోటల్‌పై దాడి నిర్వహించారు. ఈ ఘటనలో హోటల్ అద్దాలు ధ్వంసమయ్యాయి. హోటల్ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజి ఫోటోల ఆధారంగా నిందితులను గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

కానిస్టేబుల్ భార్య ఆత్మహత్య



నవతెలంగాణ-తూప్రాన్: తూప్రాన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ భూమేష్ భార్య కవిత కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భర్త కానిస్టేబుల్ భూమేష్‌తో కొన్ని ఏళ్లుగా కుటుంబ కలహాలు ఉన్నట్లుగా కవిత కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు కవిత ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివానంద్ తెలిపారు.

సంఘ విద్రోహ శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి

- రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- డిజిపి డాక్టర్. జితేందర్





నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది సంఘ విద్రోహ శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్. జితేందర్ అన్నారు. బుధవారం సిద్దిపేట సీపీ ఆఫీస్‌ను ఆయన సందర్శించారు. సిద్దిపేట సీపీ. డాక్టర్ బి. అనురాధ ఆయనకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఆయన పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి డీజీపీ జితేందర్ సీపీ కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సీపీ. అనురాధ 2022 నుంచి జిల్లాలో నమోదైన కేసుల వివరాలను, జిల్లా పరిధిలో ఉన్న ఇతర బార్డర్ పోలీస్ స్టేషన్, జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్‌లు, సబ్ డివిజన్, అధికారుల సిబ్బంది, తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిజిపికి వివరించారు. ఈ సందర్భంగా డిజిపి డాక్టర్. జితేందర్ మాట్లాడుతూ పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసులలో పారదర్శకంగా పరిశోధన చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటే ముందస్తు సమాచారం తెలుసుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్ఓపి ప్రకారం క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. డయల్-100 కాల్స్ విషయంలో బ్లూకోర్ట్ సిబ్బంది త్వరితగతిన స్పందించాలని, అతి తక్కువ కాల వ్యవధిలో నేర స్థలాన్ని చేరుకున్నట్లైతే నేరం గ్రావిటీని తగ్గించవచ్చని, నేరం జరగకుండ ఆపవచ్చన్నారు. మల్టీ జోన్ వన్ ఐజీ యస్. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో శాంతి భద్రతల సమస్యలు రాకుండా ముందస్తు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, సుమన్ కుమార్, యాదగిరి, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకుకు మద్దతు ధర అందించాలి

- కర్మాగారాలు యజమాన్యాలు రైతులకు సహకరించాలి
- కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

చెరుకు సాగు ఖర్చులు గణనీయంగా పెరిగిన కారణంగా చెరుకు పంట సాగు చేసే రైతులకు మద్దతు ధర అందించే విధంగా చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చెరుకు రైతులు, చక్కెర కర్మగారాల యజమాన్యాలతో వివిధ సమస్యలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరుకు మద్దతు ధర, కూలీల కొరత, వాహనాల సౌకర్యాల సమస్యలపై ఈ సమీక్షలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం చెరుకు మద్దతు ధరను మేట్రిక్ టన్నుకు రూ.3682 గా నిర్ణయించిందని అధికారులు తెలియజేశారు. రైతుల అభిప్రాయం ప్రకారం, 2024-25 ఏడాది కోసం షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మేట్రిక్ టన్నుకు రూ.4500 చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను షుగర్ ఫ్యాక్టరీల యజమాన్యాల ముందు ఉంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా, పంటకు తగిన ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరుకు టన్నుకు కనీసం రూ.4500 మద్దతు ధరగా నిర్ణయిస్తేనే రైతులు లాభదాయకంగా వ్యవసాయం చేయగలమని రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌లకు, కలెక్టర్‌కు వివరించడంతో పాటు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమీక్షలో సీడీసీ చైర్మెన్ రామిరెడ్డి, షుగర్ కేన్ కమిషనర్ రాజశేఖర్, రైతు సంఘం నాయకులు, గణపతి షుగర్, గాయత్రి షుగర్స్ మాగి, గంగా కావేరి ఆగ్రో ప్రోడక్ట్ ఫ్యాక్టరీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

నైపుణ్యం ఉంటే ఉపాధి మీ చెంతే

గీతం 'కోగన్ ఫ్యూజన్ ఫెస్ట్'లో స్పష్టీకరించిన అతిథులు





నవతెలంగాణ-పటాన్ చెరు

ఎంపిక చేసుకున్న ఒక సాంకేతికత, అంశం లేదా రంగంలో భావి ఇంజనీర్లు నైపుణ్యం సాధిస్తే, ఉపాధే వారిని వెతుక్కుంటూ వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'కోగన్ ఫ్యూజన్ ఫెస్ట్'ని బుధవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాంకేతిక చర్చ, ప్రాజెక్టుల ప్రదర్శనను కూడా ఏర్పాటుచేసి, విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికను అందించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిశ్రమ పోకడపై అభ్యాసం, ఆవిష్కరణలు, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. జొమాటో పూర్వ సాంకేతికాభివృద్ధి ఇంజనీరు జి.బి.హర్షవర్ధన్, లేస్ అకాడమీ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరసింహ మిక్కిలినేని, స్కేలార్ ఆర్గానిక్ గ్రోత్ స్పెషలిస్ట్ స్వరూప్ వీఐటీబీ, కేఎల్ఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వసంత కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికతలు, కెరీర్ వృద్ధి, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్-స్కేప్-పై వారి నైపుణ్యాన్ని పంచుకున్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ట్రెండింగ్ టెక్నాలజీలు, ఇంటర్న్-షిప్, జాబ్ మార్కెట్-లపై అవగాహన కల్పించడమే గాక, విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న సాఫ్ట్-వేర్ ఆధారిత ప్రాజెక్టులను ప్రదర్శించి, వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను చాటి చెప్పారు. ప్రాజెక్ట్ ఎక్స్-పో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. మొత్తంగా, ఈ వేడుకలో పాల్గొన్న వారు వృత్తిపరమైన పరిచయాలను పెంచుకోవడానికి, తాజా సాంకేతిక పోకడలపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.



సీడీఎంఏ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 25న సీడీఎంఏ ఆఫీస్ ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ కోరారు. మున్సిపాలిటీ కార్మికులు అనేక ఏండ్లుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నా, వీరి శ్రమను ప్రభుత్వాలు గుర్తించక పోగా, ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్‌ల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పీఆర్సీలో కనీస వేతన రూ.26వేలతో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు డీఏ అమలు చేయాలని కోరారు. ప్రమాదాలకు, అనారోగ్యాలకు గురైన మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సాయం అందించడం లేదన్నారు. మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

చేపల వేటకు వెళ్లి చేపలు పట్టే వలకు చుట్టుకుని వ్యక్తి మృతి



నవతెలంగాణ-మునిపల్లి

చేపలు పట్టేందుకు వెళ్లి సింగూరు ప్రాజెక్టులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుసారెడ్డిపల్లి గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదాశివపేట మండలం మాలపాడు గ్రామానికి చెందిన దాసరి దుర్గయ్య (51) అనే వ్యక్తి రోజు సింగూరు ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. అయితే రోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం చేపలు పట్టేందుకు వెళ్లాడు. అయితే రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో దుర్గయ్య కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ప్రాజెక్టు వద్దకు వెళ్లి చుట్టు పక్కల వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో బుధవారం దుర్గయ్య మృతదేహం నీటిపై కనిపించడంతో విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటినా ఎస్ఐ రాజేస్ నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీయించారు. చేపలు పట్టే వలకు దుర్గయ్య చుట్టుకొని మృతి చెంది ఉండొచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

విద్యార్థులకు చేయూత



నవతెలంగాణ-జిన్నారం

మండలం శివనగర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-2024 ఏడాదిలో పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాళ్ళకత్వ గ్రామానికి చెందిన సాయి గౌడ్ ఒకరికి రూ. 5వేలు, రూ. 3వేలు రూ. 2 వేల చొప్పున ముగ్గురు విద్యార్థులకు బహుమతుల నుంచి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపద్యాయులు జి.ఎస్.కే యువసేన సభ్య లు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ తహసీల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన విష్ణుసాగర్‌ను బీఆర్ఎస్ నాయకులు బుధవారం స్థానిక కార్యాలయంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డీబీ నాగభూషణం, నాయకులు చాపల వెంకటేశం, మాణిక్ రెడ్డి, మొగులయ్య, నర్సింహ రెడ్డి, నర్సింలు, రాజు, రామ్ చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిసి స్టడీ హాల్ ప్రారంభం

నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ లో టోల్ ప్లాజా దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల లో ఐ. టి. సి కంపెనీ వారు కట్టిన స్టడీ హాల్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, డాక్టర్ సి.ఎస్ ప్రసాద్ (ఐటీసీ డిప్యూటీ సెక్రటరీ) మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ , మున్సిపల్ కమిషనర్ ఖాజా పాషా, తూప్రాన్ తహసీల్దార్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆ తదుపరి జిల్లా కలెక్టర్ 10 వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. వారికి భౌతిక శాస్త్రాన్ని ఎలా సులభంగా అధ్యయనం చేయవచ్చో ఉదారణలతో బోధించారు.

కోటి రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్, జోగిపేట మున్సిపల్ పట్టణంలోని 1వ వార్డులో రూ. కోటి నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం వార్డు కౌన్సిలర్ డాకురి శివ శంకర్ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్యతో కలిసి ప్రారంభించారు. ఎస్ఆర్ఎం కాలేజీ నుంచి, రిక్షా కాలనీ కోర్టు రోడ్డు మార్గంలో ఈ నూతన సిసి రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో అవసరమున్న చోట సీసీ, డ్రైనేజీ పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఏఈ శ్రీకాంత్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి డీజే వెంకటేశం, వార్డ్ ఇంచార్జ్ మహేందర్, కాంగ్రెస్ నాయకులు శేఖర్, సందీప్ గౌడ్, ప్రదీప్ గౌడ్, దిలీప్ గౌడ్, ఆల్లె యాదగిరి, కృష్ణ, అబ్బాస్ అలీ, రాములు, డాకూరి నాగరాజు, నందు, చోటు, కాలనీ ప్రజలు మధు సూధన్, వెంకటేశం, కాలయ్య, సతీష్ , నాగయ్య, బన్ను తదితరులు పాల్గొన్నారు.

రాంపెక్స్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలోని ర్యాంపెక్స్ పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.9,100/-లను పెంచుతూ మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. ఈ మేరకు బుధవారం ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో పరిశ్రమ కార్మికులకు అందజేశారు. కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు వరప్రసాద్ రెడ్డికి పరిశ్రమ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పరిశ్రమ కార్మికులు కార్మిక శాఖ అధికారి రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు కాలి రాజు, సంపత్, కొండల్ రెడ్డి, ప్రసాద్, జితేందర్ సింగ్, శ్రీనివాసులు, సుంకన్న, వెంకటేష్, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కార్యాలయానికి తరలిన ఏ ఈ ఓ లు



నవతెలంగాణ జహీరాబాద్

ఏఈఓలను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని ఏఈఓల సంఘం నాయకులు ప్రదీప్ అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖలో సంచలనం సృష్టించిన వ్యవసాయ విస్తరణాధికారుల సస్పెండ్ కు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విస్తరణ అధికారులు చలో కమిషనర్ రేట్ పిలుపు మేరకు జహీరాబాద్ నుండి వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నాయకులు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. డిజిటల్ క్రాప్ సర్వే చేయలేమన్నందుకు వ్యవసాయ శాఖ కమిషనర్ 160 మంది వ్యవసాయ విస్తరణ అధికారుల సస్పెండ్ చేయడం భావ్యం కాదని అందుకు నిరసనగా కమిషనరేట్‌కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, శ్రీనివాస్ ,రేణుక, సంపత్, వినోద్, సుకుమార్, రమేష్ పాటిల్, సన్నీ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్కే ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని కాజిపల్లి 181 జిఎంఆర్ కాలనీ బస్సు షెల్టర్ నిర్మాణానికై బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ అడ్వకేట్ దండే రామకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మరమ్మత్తు పనులు బస్సు షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు ఆర్కే ఫౌండేషన్ సామాజిక సేవా దృక్పథంతో నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో సంగారెడ్డిలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-జోగిపేట

ఈ నెల 26న మాల మహానాడు ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు బహుజన ప్రసాద్ అన్నారు. బుధవారం జోగిపేటలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు జి చెన్నయ్య నాగరాజ్, జనార్దన్ హాజరవుతని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కరుణాకర్, ఆందోల్ మండల ప్రచార కార్యదర్శి దాసరి దుర్గయ్య , మండల అధ్యక్షులు కుసంగి మహేష్, బేగరి దశరథ్, మన్నె నర్సింలు, అశోక్, అప్పాజిపల్లి సురేష్ తదితరుల పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు చేసుకోండి

- టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. చంద్రశేఖర్ పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు పత్రాలను బుధవారం సంగారెడ్డిలో తెలంగాణ సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లంటు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదుకు అప్లికేషన్స్‌కు నవంబర్ 6న చివరి తేదీ ఉన్నందున 2021 వరకు గ్రాడ్యుయేట్‌గా ఉన్నవారి ప్రతి ఒకరికి అర్హత ఉంటుందాని ఈ అవకాశని ఉపయోగిచుకోవాలన్నారు. ఆన్లైన్లో కూడ నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ నాయకులు భగత్, సుభాష్, రాజ్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

ఘర్షణలో ముగ్గురికి గాయాలు నలుగురు పై కేసు నమోదు

నవతెలంగాణ-వట్‌పల్లి

ఇంటి స్థల వివాదములో జరిగిన గొడవలో నలుగురి పై కేసు నమోదు అయిన సంఘటన బుధవారం చోటు చేసుకున్నది.. హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీదేవి తండాలో కేస్లీ బై కుటుంబీకులు సోముల నాయక్ కుటుంబాల ఇంటి స్థల వివాదము నెలకొన్న నేపథ్యంలో కేస్లీ బాయ్, స్వరూప ప్రకాష్, లక్ష్మణ్ నలుగురు వ్యక్తులు కలిసి సోమ్లా నాయక్, రవి, సునంద పై మూక్కుమ్మడిగా రాళ్లతో కట్టలతో దాడి చేసి కొట్టడంతో బలమైన గాయాలవడంతో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. సోమ్లా నాయక్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడి కొట్టిన నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు హెడ్ కానిస్టేబుల్ హమ్మ హుస్సేన్ తెలిపారు.

జైపాల్ రెడ్డికి అభిమానుల సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

చైనాలో జరిగిన సుడోకు పజిల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని భారతదేశానికి తిరిగి వచ్చిన మాజీ డిసిసిబి చైర్మన్ ఎం జైపాల్ రెడ్డిని అభిమానులు ఘనంగా సన్మానించారు. జహీరాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో అభిమానులు పూలమాలలు శాలువతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివాజీ పాటిల్, బుచ్చి రెడ్డి, శంకర్ రెడ్డి, విశ్వనాథ్ స్వామి,వైజనాథ్, విశ్వనాథ్ యాదవ్, కార్తీక్ రెడ్డి, సజ్జన్ శ్రీనివాస్, వీర రెడ్డి, సంతోష్,గోవింద్ రావు,మోహన్, అఫ్సర్ దిల్దార్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్వాడి టీచర్ మృతి



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని గొర్రెకల్ గ్రామానికి చెందిన గీత గొర్రెకల్ మధిర గ్రామమైన హుస్సేన్ నగర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 15 రోజుల క్రితం అనారోగ్యంతో అస్వస్థతకు గురికావడంతో ఆమె దగ్గరి బంధువులు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. అంత్యక్రియలకు ఐసిడిఎస్ సంస్థ తరపున.సూపర్వైజర్ సంగీత రాజేశ్వర్ ప్రభుత్వం చెల్లించే రూ. 20 వేలను సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. స్వగ్రామమైన గొర్రెకల్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆయా గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఏబీవీపీ వట్‌పల్లి మండల శాఖ అధ్యక్షులుగా సాయికృష్ణ



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మండల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కన్వీనర్‌గా సాయి కృష్ణను నియమిస్తూ సంగారెడ్డి జిల్లా ఎబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాష్ ప్రకటించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి సంసిద్ధులుగా ఉండాలన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డిఏలు ప్రకటించాలి

- టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు
- సంగారెడ్డి మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఏలు వెంటనే ప్రకటించాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టీఎస్‌యుటిఎఫ్ సంగారెడ్డి మండల మహాసభ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన నాలుగు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించి, విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరారు. పీఆర్సీ కమిటీ నివేదికను వెలువరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీతో చర్చలు జరిపి 30 శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంగారెడ్డి మండల అధ్యక్షులుగా కే. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా బి. కమలాకర్ రావు, టి.వీణాదరి, ప్రధాన కార్యదర్శిగా వై .సైమన్‌కోశాధికారిగా ఎస్ ఎఫ్ ఆర్ షకీల్ కార్యదర్శులుగా ఎం. సుచరిత, కే ఏ. సంధ్యారాణి, ఏ.బసవరాజ్, నాగలక్ష్మి శ్రీలత, బి. గంగయ్య బి. స్వామి, ప్రహ్లాద్, అపర్ణ, మండల ఆడిటర్గా సూర్యనారాయణ శర్మ, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా ఎస్. శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి ఆర్. సింహాచలం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చందర్ రాథోడ్ వ్యవహరించారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- 25న చలో హైదరాబాద్
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

పెరిగిన ధరలకనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదిన నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనేక సంవత్సరాల నుంచి పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అనేక సంవత్సరాల నుంచి పని పనిచేస్తున్నా కార్మికులకు వేతనాలు పెరగడం లేదన్నారు. చాలీ చాలని జీతాలతో జీవనం కొనసాగుతున్న పరిస్థితి మున్సిపల్ కార్మికులదన్నారు సమాజంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా వేతనాలలో పెద్దగా మార్పు లేదన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య, మన్నేష్ రవికుమార్, బాలరాజ్, రాములు, కృష్ణ, నర్సింలు, రుక్కమ్మ, మొగులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో వేసిన రోడ్డును కూల్చాలి

- ప్రయివేట్ వెంచర్ లోపలికి వెళ్లడానికి ప్రభుత్వ అసైన్డ్ భూములను కబ్జా!
- సిహెచ్ కోనాపూర్‌లో జరిగిన నిర్వాకంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని సిహెచ్ కోనాపూర్ గాగ్రామ శివారులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెచంర్‌కు వెళ్లేందుకు వేసిన రోడ్డును తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. మండల పరిధిలో సిహెచ్ కోనాపూర్ గ్రామంలో 179 సర్వేనెంబర్‌లో పట్టా భూములు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు భవనాల నిర్మాణం చేపడుతూ పక్కనున్న 180 సర్వేనెంబర్‌లో గల అసైన్డ్ భూమిని ఆక్రమించడం సమంజసం కాదని, ప్రైవేట్ వెంచర్ యాజమాన్యం ఆక్రమించిన అసైన్డ్ భూములను ప్రజా సంఘాల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. పచ్చని పంటలు పండే భూములు ప్లాట్లుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా భూములు కొనుక్కుని డిటిసిపి పర్మిషన్‌తో రేరాకు లోబడి ప్లాట్లు నిర్మిస్తే తప్పు లేదని, ఈ పేరుతో పక్కనున్న పేద దళిత రైతుల భూములను డోజర్ క్లీన్ చేయించి ఆక్రమించుకోవాలని చూడడం అసైన్డ్ చట్టపరిధిలో శిక్షార్హులన్నారు. ప్రభుత్వం చెట్లను పెంచాలని నిర్ణయం తీసుకుంటే అసైన్డ్ భూమిలో రైతు పెంచిన పచ్చని చెట్లను వెంచర్ యాజమాన్యం డోజర్లతో కూల్చేశారన్నారు. 179 సర్వే నెంబర్‌లో పట్టా భూములు కొనుక్కొని బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్నారని, వీటికి పర్మిషన్ ఉందా? లేదా? అనే విషయం స్థానిక అధికారులు సమీక్షించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొన్న భూమి కాకుండా పక్కనున్న అసైన్డ్ భూములను కూడా ఆక్రమిస్తున్నారన్నారు. గ్రామంలో పేదల, దళిత రైతుల భూములను కబ్జా చేయాలని ఒక ఎకరం భూమిని డోజర్‌తో క్లీన్ చేశారన్నారు. రెవెన్యూ యంత్రాంగం వెంటనే తేరుకొని ఈ ప్రైవేటు వెంచర్లపై నిఘా పెంచి భూములను ఆక్రమిస్తున్న వారిపై అసైన్డ్ చట్టం ప్రకారం కేసు లు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 180 సర్వే నెంబర్‌లో గల కుంట గట్టును ఆక్రమించి ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో వారి వెంచర్‌లోకి వెళ్లడానికి రోడ్డు నిర్మించారన్నారు. వెంచర్‌లోకి వెళ్లడానికి అసైన్డ్ భూమిని ఆక్రమించారని వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.రాజయ్య, అసైన్డ్ భూమిని కోల్పోతున్న రైతు బి రత్నయ్య, నరసయ్య, లక్ష్మయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి భక్తి విశ్వాసాలకు ప్రతీక దర్గా ఇర్ఫానీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇర్ఫానీ దర్గా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో విచ్చేశారు. వేలాది మంది భక్తుల రాకతో ఇర్ఫానీ దర్గా ప్రాంగణమంతా సందడిగా మారింది. సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 22వ ఉర్సు ఉత్సవాలు పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు ప్రారంభమై పట్టణంలోని పురవీధుల మీదగా దర్గాకు చేరుకున్నది. పీఠాధిపతి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్ సమర్పించారు. అనంతరం రాత్రి 8గంటలకు గంధారాధన నిర్వహించి, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా లో వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన కవులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరైనారు. ఉత్సవాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఇర్ఫానీ దర్గా కమిటీ సభ్యులకు భక్తులు అభినందనలు తెలియజేశారు.జీవితంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను ప్రోత్సహించడానికి ఇర్ఫానీ అవార్డులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవాజ్ ధ్యోబంధీ, ఆజం షాకిరీ, వహీద్ అన్సారి, షేక్ అహ్మద్ జియా, ఎం ఎ మనాన్ షౌకత్, ముహమ్మద్ మహమూద్ అలీ,షకీల్ జహీరాబాది ,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ ఖాదర్ ఫైసల్, షబ్బీర్ అహ్మద్, సలీం ఖాన్, మహమ్మద్ ఇర్ఫానీ, అసద్ అలీ, అహ్మద్ బిన్ ఉమర్, షేక్ షకీల్ అహ్మద్, మహమ్మద్ గౌస్, ఫయాజ్, సలాం ఖాన్, మహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

- విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట డిగ్రీ కళాశాలను బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందర్శించారు. కళాశాలలోని సదుపాయాలపై ఆయన ఆరా తీసారు.కాలేజీలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నూతన బాలికల హాస్టల్ భవనం, బాలికల ప్రత్యేక విశ్రాంతి గదులు, కాంపౌండ్ వాల్, ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు . సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను సదాశివపేట మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు 15 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ సదాశివపేట డిగ్రీ కళాశాల సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కళాశాలను సందర్శించి వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పినట్లు తెలిపారు. సదాశివపేట డిగ్రీ కళాశాలకు అన్ని విధాలుగా సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రత్న ప్రసాద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్,విద్యాసాగర్, కోఆప్షన్ సభ్యుడు కోడూరు అంజయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్దులు, శకుంతల, మురళీకృష్ణ, పాల్గొన్నారు.

మధురిమకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధ్యాయులు తమ సర్వీసు కాలంలో వచ్చిన అవార్డులను స్ఫూర్తిగా తీసుకుని మరింత నైపుణ్యంతో పని చేసి మెరుగైన సేవలు అందించాలని మునిపల్లి మండల విద్యాధికారి భీంసింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మధురిమకు రాష్ట్ర తెలుగు భాషా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న సందర్భంగా గంధం సరస్వతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమె తనయుడు గంధం మల్లికార్జున్ ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భీంసింగ్ మాట్లాడుతూ తెలుగు భాషా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో మధురిమకు రాష్ట్ర స్థాయి వార్డు దక్కడం ఎంతో హర్షణీయమని దీన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి స్థానిక ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, పిఆర్టియు మండల అధ్యక్షులు చంద్రమౌళి, సరస్వతీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ సీఆర్పీ విఠల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి

- ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకోవాలి
- జాగ్రత్తలు పాటిస్తే తగ్గించుకునే అవకాశం ఉంది
- క్యాన్సర్ అవగాహన సదస్సులో డాక్టర్ శైలజ



నవతెలంగాణ-జోగిపేట

క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి అని, ఆ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకొవాల్సిన అవసరం ఉందని డాక్టర్ శైలజ అన్నారు. జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అందోలులోని పాలిటెక్నిక్ మహిళ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినీలకు ప్రోజెక్టర్ ద్వారా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, తగ్గించుకునేందుకు పాటించాల్సిన పద్ధతులను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్, పురుషుల్లో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటివి ఎక్కువగా వస్తుంటాయన్నారు. వంశ పారంపర్యంగా కూడా కుటుంబంలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. ఆహర నియమాలు సక్రమంగా పాటించకపోవడం, పోగాకు, మద్యం సేవించడం, కొవ్వు పదార్థాలను ఎక్కువగా తినడం, నిల్వ చేసిన ఆహారాన్ని తీసుకొవడం ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. బీడి, పోగాకు తయారు చేసే వారికి, కెమికల్స్ కంపెనీ, బొగ్గు గనుల్లో పనిచేసే వారికి వచ్చే అవకాశం ఉందన్నారు. నోటిలో పొక్కులు, మచ్చలు, తరుచూ నోటి పూత, పళ్ల నుంచి రక్తం కారడం వలన నోటి క్యాన్సర్ లక్షణాలుగా గుర్తించవచ్చునన్నారు. మొదటి దశలో క్యాన్సర్‌ను గుర్తించినట్లయితే డాక్టర్‌ల సూచన మేరకు ఆహర నియమాలు పాటించడం, లావును తగ్గించుకొవడం, కాయకూరలు, ఆకు కూరలు, పిచు కలిగిన కూరలు తీసుకొవడం, పోగాకు, మద్యానికి దూరంగా ఉండడం, గుట్కాలు, జరద వంటి వాటిని పూర్తిగా మానేయడం వంటివి చేసినట్లయితే క్యాన్సర్ నుంచి బయటపడవచ్చునని ఆమె సూచించారు. జోగిపేటలోని డీఎస్.రెడ్డి అసుపత్రిలో ప్రతి బుధవారం ఉచితంగా వైద్యం పొందవచ్చునని ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ అనంతరెడ్డి ప్రకటించారు. అనంతరం లయన్స్ క్లబ్ తరపున డాక్టర్ శైలజను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, ప్రోగ్రాం కొ చైర్మన్ ఎ.రాంబాబు, జోన్‌చైర్మన్ రామకృష్ణ, క్లబ్ అధ్యక్షుడు అల్లె శ్రీకాంత్, మాజీ అధ్యక్షుడు ఎస్.సురేందర్‌గౌడ్, సభ్యులు పి.ప్రవీణ్‌కుమార్, పి.సంతోష్, రాజు, ప్రిన్సిపాల్ వాణితో పాటు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా ఉంటుంది

- లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించి 183 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పెద్దచెల్మెడ పీఏసీఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్య తహసీల్దార్ ఆశాజ్యోతితో కలిసి మునిపల్లి రైతు వేదికలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అందుకు అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆశాజ్యోతి, ఉప తహసీల్దార్ కృపానందం, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మాజీ ఎంపీటీసీలు పాండు, మనోహర్, వెంకట్రాములు, మాజీ సర్పంచులువీరన్న పాటిల్, అంజిరెడ్డి, విఠల్ రెడ్డి, నాయకులు తాటిపల్లి సురేష్, అల్లాపురం శంకరయ్య, మల్లికార్జున్ పల్లి మల్లికార్జున్, వీరన్న పాటిల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పూక్తాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన డీఈవో వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నాగలిగిద్ద మండలంలోని ముక్తాపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను బుధవారం డీఈవో వెంకటేశ్వర్లు సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు, మరుగు దొడ్లు పరిశీలించి సరిగ్గా లేనందున కొత్తవి మంజూరు చేయిస్తామని చెప్పారు. నాల్గో తరగతి విద్యార్థులకు బోధిస్తున్న గణిత ఉపాధ్యాయులు సంగమేశ్వర్ టీచర్ మధ్యలో కూర్చుని బోధిస్తున్న తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ ఎన్ సామర్థ్యం ఆధారంగా బోధిస్తుంటే డిఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. జెడ్పీహెచ్ఎస్ నాగలిగిద్ద విద్యార్థులు రాస్తున్న ఎస్.ఎ బయోసైన్స్ ఎఫ్.ఎ పరీక్ష వాస్తున్న తీరును పరిశీలించారు. అదేవిధంగా నాగలిగిద్ద ఎంపీఎస్, నూతన కేజీబీవీ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, పీఆర్టీయూ మండల అధ్యక్షులు శేరికార్ రమేష్, కారముంగి హెచ్ఎం రవీందర్, ముక్తాపూర్ హెచ్ఎం బాబు శెట్టి, ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

వర్షాల వల్ల వరి పంటలో తెగుళ్ళు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరి పంటలో తీవ్రంగా తెగుళ్ళు గుర్తించామని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు. పాము, పొడ, ఎండు తెగుళ్ళు గుర్తించామని వాటి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ పాలు పోసుకునే దశలో పోలాల్లో పడిపోయిన పంటకు, ముందుగా పొలంలో నుంచి నీరు తీసి ఆర బెట్టుకోవాలని, పడిపోయిన వరి దుబ్బలను లేపి దుబ్బను కట్టుకోవాలన్నారు. అనంతరం వాలిడామైసిన్ 2 మిల్లీ లీటరు, 1 ఎమ్.ఎల్ ప్రోఫీకోనజోల్ లేదా హెక్సకోనజోల్ 2 ఎమ్.ఎల్ లీటరు నీటితో కలిపి మందు పిచికారి చేయాలని వివరించారు. వరి కోతకు వచ్చిన పైరు ను దుబ్బలుగా కట్టుకుని నిద్రా వ్యవస్థలో లేని పైరు మొలక వచ్చే అవకాశం ఉన్నందున, కనుక 5 శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. పై విషయాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటి దని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన రామరాజు అనారోగ్యం రిత్య ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుడికి ఎమ్మెల్యే సునీత రెడ్డి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మాజీ జెడ్పిటిసి బబ్యి నాయక్, నాయకులు సత్యం గౌడ్, ఉమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

- పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతులు దళారుల పాలు కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి తెలిపారు. మండలంలోని మానెపల్లి, మంగళపర్తి, మన్నె వారి జలాల్పూర్, యశ్వంతరావుపేట్, కుకునూర్, దామరంచ, ధర్మారం, అదులపల్లి, గ్రామాల్లో పిఏసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పిఏసిఎస్ సీఈవో సిద్దయ్య తెలిపారు. రైతులు తాలు తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు దళార్ల పాలు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. తూకం వేసిన అనంతరం 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

డ్రిప్పు పైపులు తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



నవతెలంగాణ-నిజాంపేట్

నస్కల్ గ్రామంలో బుధవారం ఉదయం డ్రిప్పు పైపులు దగ్ధం చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నస్కల్ గ్రామానికి చెందిన పాగాల నగేష్ యాదవ్ గల వ్యవసాయ భూమిలో డ్రిప్పు ఒక దగ్గర జమ చేసి భద్రపరచుకోవడం జరిగింది. అ డ్రిప్ పైపులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు రైతు నగేష్ యాదవ్ తెలిపారు. ఇదివరకు తన సొంత ట్రాన్స్ఫారం హ్యాండిల్, మెటీరియల్ ధ్వంసం చేశారని తెలిపారు. దాదాపు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగినట్లు రైతు నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని చాకలి సాదుల్ల కుమారుడి వివాహానికి హాజరైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సండ్రుగు సత్తిష్ వధూవరులను ఆశీర్వదించి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సండ్రుగు రాజు, వెంకటేష్, చాకలి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు కోటి రూపాయలు మంజూరు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని మూసాపేట గ్రామం నుంచి దౌల్తాబాద్ వరకు ఉన్న బీటీ రోడ్డు మరమ్మత్తుల కోసం కోటి రూపాయలు మంజూరైనట్లు తాజా మాజీ సర్పంచ్ నడిపి లావణ్య రవి తెలిపారు. బుధవారం నర్సాపూర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మంజూరైన కోటి రూపాయల నిధులతో మూసాపేట గ్రామం నుంచి దౌల్తాబాద్ వరకు బీటీ రోడ్డు మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. నిధులు మంజూరు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, మహిళలపై దాడులు తదితర అంశాలపై పప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే 1930 కు తక్షణమే ఫిర్యాదు చేయాలని ఎస్ఐ తెలిపారు. పోలీసులు ఇరవై నాలుగు గంటలు ప్రజల రక్షణ కొరకు పాటు పడతారని, అసాంఘీక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, స్వామి, అజహరుద్దీన్, రాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పోస్టల్ రిటైర్డ్ ఉద్యోగి మృతి

- కూతురు నిశ్చితార్థం జరిగిన మూడు రోజులకే



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్న పేట శివారులో బుధవారం సాయంత్రం గుర్తు తెలియని వాహనం స్కూటీని ఢీకొన్న సంఘటనలో రిటైర్డు పోస్టల్ ఉద్యోగి మహమ్మద్ మియా (62) దుర్మరణం చెందాడు. కూతురు నిశ్చితార్థం జరిగిన మూడు రోజులకే కన్ను మూయడంతో ఇంటిల్లి పాది శోకసంద్రంలో మునిగి పోయారు. మండల పరిధిలోని యూసుఫ్ పేటకు చెందిన మహమ్మద్ మియా పోస్ట్ ఆఫీస్‌లో ఉద్యోగం చేస్తూ ఇటీవల రిటైర్డు అయ్యాడు. పాపన్నపేట అంగడి వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా, స్థానిక హాస్పిటల్ సమీపాన ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో పొట్ట పగిలి అక్కడి కక్కడే మరణించాడు. అతనికి భార్య, ఇద్దరు కూతుళ్ళు, కొడుకు ఉన్నారు. కాగా ఆదివారం చిన్న కూతురు షాబానా నిశ్చితార్థం జరిగింది. డిసెంబర్ 16న వివాహం జరగాల్సిఉంది. అంతలోనే ఈ ఘోరం జరిగింది అంటూ కుటుంబీకులు గుండెలు బాదుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం వెతుకుతున్నామని తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో పీఏసీ సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దుబ్బాక దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క నాయకునికి ఏ శాఖపై కూడా సరైన అవగాహన లేదని ఎద్దేవా చేశారు. నాయకులకు అధికారులకు మధ్య సమన్వయం లేదని మండి పడ్డారు. ప్రభుత్వం మాయ మాటలతో కాలం వెళ్లదీయ వద్దని రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం రైతు భరోసా ఇవ్వాలని, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో సంచులు రాలేవని, రైసు మిల్లుల యాజమాన్యంతో సమన్వయం లేదని, గోడౌన్ల పరిస్థితి, ధాన్యం రవాణా, నిల్వపై ముందస్తు ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. వర్షాలు కురుస్తున్న వేల రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్, మాజీ జడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మైలారం బాబు, మాజీ ఎంపీటీసీ ఆకుల మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భూపతి రాజ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-చేగుంట

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డిని గెలిపించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ అన్నారు. మండలంలో బుధవారం కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లి, వడియారం, చేగుంట పాఠశాలలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసి తృతీయ స్థానంలో నిలిచానని, ఈసారి కూడా కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉంటానన్నారు. ఈసారైనా తనను ఆశీర్వదించి శాసనమండలికి పంపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రఘుపతి, సురేందర్, రాధ, సరస్వతీ శారద, ఉమామహేశ్వరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలలో దాన్ ఉత్సవ్ కార్యక్రమం



నవతెలంగాణ-వెల్దుర్తి: మాసాయిపేట మండలం పరిధిలోని పులిగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాన్ ఉత్సవ్ నిర్వహించారు. జిఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ బేస్ ఏఎస్ఓ చరణ్ కుమార్ రామకృష్ణ బుధవారం పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్స్, కలర్స్, స్నాక్స్, పంపిణీ చేయడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ ఏఎస్ఓ చరణ్ కుమార్ మాట్లాడుతూ ఏ ఒక్క పేద విద్యార్థి ఆర్థిక పరిస్థితి కారణంగా విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకూడదన్న సదుద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి వివిధ స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని కోరారు. జిఎంఆర్ ఉద్యోగి రామకృష్ణ మాట్లాడుతూ దాన్ ఉత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం జిఎంఆర్ ఉద్యోగులు అందరు కలిసి కొంత డబ్బు సేకరించి దానితో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం పులిగుట్ట తాండ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినందుకు నవీన్ కుమార్ ఉపాధ్యాయులు శంకర్, పిల్లల తల్లిదండ్రులు, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి కోఆర్డినేటర్ పూడిపూడి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- డిఎస్పి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం శాంతియుతానికి నిదర్శనం, ఇలాంటి పట్టణంలో ఎవరైనా దుష్టశక్తులు ఇక్కడి శాంతిని భంగం కలిగించేందు కు ప్రయత్నాలు చేస్తే వారిపై ఉక్కు పాదం మోపుతామని డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఒక వర్గానికి చెందిన వారు ర్యాలీ నిర్వహిస్తూ నూతనంగా ప్రారంభోత్స వానికి ముస్తాబవుతున్న హోటల్‌పై, వైన్ షాపులపై దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామన్నా రు. ఇప్పటికే సీసీ ఫొటోస్ ఆధారంగా నిందితులను పట్టుకోవటం జరుగుతుం దన్నారు. ప్రశాంతమైన నియోజకవర్గంలో అశాంతికి యత్నిం చడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

ఒక వర్గం వారి దాడిలో ధ్వంసమైన హోటల్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో ఒక వర్గం వారు నిర్వహించిన ర్యాలీలో కొందరు అదుపుతప్పి బుధవారం సాయంత్రం ప్రారంభం కానున్న హోటల్‌ను అలంకరిస్తుండగా ర్యాలీలోని పలువురు హోటల్‌పై రాళ్లతో దాడి చేయడంతో హోటల్ అద్దాలు ధ్వంసమయ్యాయి. అప్పుడే పోలీసులు కల్పించుకొని ధ్వంసానికి పాల్పడిన వారిని అక్కడి నుంచి పంపించి హోటల్ వద్ద పనులను నిలిపివేశారు. అనంతం హోటల్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా హోటల్ పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బుదేరాలో ఓటరు నమోదు ప్రక్రియ



నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియకుగాను మండలంలోని బుదేరా గురుకుల డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాలలో పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఫారం 19 పత్రాలను బుధవారం అందజేశారు. సంగారెడ్డి జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభు ఆధ్వర్యంలో పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల పీఆర్‌టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రమౌళి గంధం మల్లికార్జున్ సంఘం సభ్యులు వీరన్న సిద్దేశ్వర్, కిష్టయ్య, సురేందర్, భాను ప్రకాష్, వీరయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణ శివారులో ఇర్ఫాన్ దర్గా ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కిమ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

ఉపాధ్యాయులకు చెల్లించాల్సి పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ మండల యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజన విరమణ సమయంలో పాఠశాల వద్ద ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఉపాధ్యాయ వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినట్లయితే ప్రయోజనం చేకూరుతుం దని ఆశించి ఓట్లు వేసి గెలిపిం చినప్పటికీ ఉపాధ్యాయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయకపోవడం, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీ.ఏలను చెల్లించకుండా కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. పెండింగ్ డీ.ఏ.లను చెల్లించి ఉపాధ్యాయుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గ కమిటీ కార్యవర్గం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-గుమ్మడిదల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గుమ్మడిదల ఎంపీఆర్ ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతికి చెందిన విద్యార్థులు బుధవారం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యా యులతో గడిపిన క్షణాలను మరొకసారి గుర్తు చేసుకున్నారు ఉపాధ్యాయులు సుధారాణి, స్వప్నరేఖ, సారా శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, సారా రాజు, బిక్షపతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల అనంతరం విద్యార్థులను కలవడం ఆనందం గా ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మంగయ్య, తులసి కుమార్, కృష్ణ, నాగేష్, ప్రభాకర్ రెడ్డి, దయాకర్, సంతోష్, వరలక్ష్మి భాగ్యరేఖ, నీలిమ, అరుణ,సునీత పాల్గొన్నారు

షాహి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కు ఇర్ఫాన్ అవార్డు



నవతెలంగాణ-జహీరాబాద్

షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఫుర్కాన్‌ను సంగారెడ్డిలో ఉర్స్ ఇ ఇర్ఫానీ వేడుకల సందర్భంగా ప్రతి ష్టాత్మకమైన ఇర్ఫానీ అవార్డుతో సత్క రించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థకు ఇర్ఫాన్ ఈ గ్రూప్ వారు గుర్తించి అవార్డు ప్రధానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజానికి అసాధారణమైన విద్య, సామాజిక సేవలను అందించడంలో చేసిన అవిశ్రాంత కృషికి ఈ గుర్తింపు నిదర్శనంగా ఈ అవార్డును అందించినట్టు సంస్థ వారు ప్రకటించారు. ఈ అవార్డు ఇంకా సేవా దృక్పథాన్ని పెంపొం దించే దుకు ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. తమ సంస్థలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు 50 శాతం సబ్సిడీపై విద్యను అందించడం జరు గుతుందన్నారు. తండ్రి లేని పిల్లలకు కూడా 50% సబ్సిడీపై విద్యను అందించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరికొన్ని సేవా దృక్పథ కార్యక్రమాలు నిర్వహించి, సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రిన్సిపల్ ఇక్బాల్ కాజీ పాల్గొన్నారు.

గురుజువాడ గ్రామాన్ని సందర్శించిన డీఎస్పీ

నవతెలంగాణ-కోహీర్



పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా మండలంలోని గురుజువాడ గ్రామాన్ని జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఎస్సై సతీష్‌లు సందర్శించారు. పోలీస్ అమర వీరుడు జంగంగారి సురేష్ చిత్ర పటానికి వారు నివాళులర్పించారు. సురేశ్ తల్లిదండ్రులను పరామర్శిం చారు.కానిస్టేబుల్ సురేష్ 2010 సంవత్సరంలో కంగ్టి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న సమయంలో గంజాయి స్మగ్లర్‌లను పట్టుకునే క్రమంలో వాళ్ళు కానిస్టేబుల్‌ను రాళ్ల, కర్రలతో కొట్టి హత్య చేశారు.

నవీన్ యాదవ్ మృతి తీరని లోటు

- ఎమ్మెల్యే మాణిక్యరావు



నవతెలంగాణ-జహీరాబాద్

నవీన్ యాదవ్ మృతి తీరనిలోటని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. బుధవారం హగ్గెలి గ్రామానికి చెందిన యం.జి నవీన్ యాదవ్ మంగళవారం చిల్కపల్లి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తూ కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొన్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మచెందర్ మాజీ ఎంపీటీసీ రాములు, భీమ్ రావ్, దత్త రెడ్డి, పి జి శంకర్, తదితరులు పాల్గొన్నారు

విగ్రహా ప్రతిష్టలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

నవతెలంగాణ-తొగుట



మండలంలోని లింగాపూర్ గ్రామంలో బుధవారం నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం, జిల్లా ప్రధాన కార్య దర్శి విభిషన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి కంకణాల నర్సింలు, మండల ఉపాధ్యక్షులు స్వామిరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, కడారి నరేంద్ర, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బొడ్డు నర్సింలు, బెజుగమ ఆంజనేయులు, అత్మకూరి శ్రీకాంత్, బాల్‌రాజు యాదవ్, రాజిరెడ్డి, మన్నె శ్రీను పాల్గొన్నారు.

మిరుదొడ్డి గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ చైర్మెన్



నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రంథాలయం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రంథాలయ చైర్మెన్ కాడెం లింగమూర్తి అన్నారు. గ్రంథాలయం మేధావులకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. గ్రామంలో విద్యావేత్తలు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం సుధీర్, రిటైర్డ్ లైబ్రరియన్ రవీందర్ రెడ్డి, ఇన్చార్జి లైబ్రరీ కే. తిరుపతిరెడ్డి, దుబ్బాక లైబ్రేరియన్ రాజు, సబర్డినేట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-తొగుట



తల్లిదండ్రులను గౌరవించి, ప్రేమిస్తే భగవంతుడు దీవించి ఆయురారోగ్యాలు, సిరిసంపదలను సమ కూరుస్తాడని శ్రీగురు మదనానంద సరస్వతీ పీఠాదీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామి పేర్కొన్నారు. బుధవారం తొగుట మండలంలోని లింగాపూర్ గ్రామంలో జరిగిన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు మాధవానంద సరస్వతీ వేద పండితులతో కలిసి ఉదయం ఆవాహిత దేవత పూజ, గర్త సంస్కారం, పునర్వసు నక్షత్రయుక్త సుముహూర్తములో యంత్ర ప్రతిష్టతో పాటు నల్ల పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రాణ ప్రతిష్ట, బలి, పూర్ణాహుతి, కలశోద్వాసన, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం మహిపాల్ అన్నారు. బుధవారం ఎంపీడీవో బి.లక్ష్మప్ప, తహసీల్దార్ జి.సరిత లతో కలసి నంగునూరు మండలం ఖాతా, గట్ల మల్యాల, అంక్షాపూర్, ముండ్రాయి, రాజ గోపాల్ పేట, రాంపూర్ గ్రామాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వడ్ల విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 లు, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర అందజేయడం జరుగుతుందన్నారు. సన్న రకాలకు ప్రత్యేకంగా గట్ల మల్యాల గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సన్నాలకు అదనంగా రూ.500 లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, సీసీ లు శ్రీనివాస్ రెడ్డి, లింగం, సాయిలు, మల్లేశం, బాలకిషన్, పంచాయతీ కార్యదర్శులు, వీఓఏ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి, వడ్లూరు, బేగంపేట, గూడెం, లక్ష్మీపూర్, దాచారం గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి పండించే రైతులకు ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ, పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దేవ శ్రీనివాస్ రెడ్డి, పోతిరెడ్డి మధు సూధన్ రెడ్డి, బైర రాజేందర్, పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణం ముందు ఎస్సీ కాలనీకి వెళ్లే మట్టి రోడ్డు బురదమ యమవ్వడంతో అధికారులు మరమ్మతులు చేపట్టాలని రోడ్డు ఇలా ..నడిచేదేలా..!శీర్షికతో మంగళవారం నవతెలంగాణ దినపత్రిక వార్తను ప్రచు రించింది. వార్తకు స్పందించిన అధికారులు బురదమయమైన రోడ్డుకు మట్టితో మరమ్మతులు చేపట్టారు. అధికారులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట తన్జీమ్ ఉల్ మసీద్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇమామ్‌బాద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గూడ శ్రీనివాస్‌రెడ్డి తల్లి సత్తవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లింగారెడ్డి పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బోనాల రాజేశం, అమరేందర్‌ల తల్లి మల్లవ్వ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుసేన్, రాజనర్సు, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని, పట్టణ లోని శ్రీనగర్ కాలనీ కు చెందిన కిషన్ రెడ్డికి రూ.60వేల చెక్కును అందించినట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కానీ, ఎల్ఓసీలు కానీ తమ దృష్టికి తీసుకువస్తే, వెంటనే జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే వారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందేలా చూస్తామని అన్నారు. ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, మార్క పద్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం లక్ష్మి మంద పాండు, అక్బర్, మహేందర్ రెడ్డి, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కొంచెముల మల్లగౌడ్ కు రూ. 41.500 సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరి కిష్టాగౌడ్‌తో కలసి అందజేశారు. తాడూరి స్వామి గౌడ్, మేకల శ్రీనివాస్ తదితరులున్నారు.

శ్రీవాణి స్కూల్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీవాణి స్కూల్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ సత్యం మాట్లాడుతూ విచక్షణతో కూడిన చరవాణి వాడకం అన్న అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రభావం ఉంటుందని, వాటిని అవసరం మేరకే వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి



నవతెలంగాణ-దుబ్బాక

పాఠకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, త్వరలోనే మరిన్ని నూతన పుస్తకాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కే.లింగమూర్తి అన్నారు. దుబ్బాకకు నూతన గ్రంథాలయ భవన మంజూరు కోసం త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని లైబ్రరీని ఆయన సందర్శించారు. పాఠకులతో మాట్లాడి వారికున్న సమస్యలు, కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ లింగమూర్తిని దుబ్బాక శాఖ లైబ్రరీయన్ దాసరి రాజు శాలువాతో సన్మానించారు. వారి వెంట గ్రంథాలయ సెక్రటరీ సుధీర్, రిటైర్డ్ లైబ్రేరియన్ రవీందర్ పలువురున్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

పిడుగుపాటుకు గురై ప్రమాద వశాత్తు మహిళా మృతి చెందడం బాధా కరం అని కాంగ్రెస్ దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద మసాన్ పల్లి మధిర గ్రామానికి చెందిన బోదసు లక్ష్మీ సోమవారం పిడుగుపాటుకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట తొగుట మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, గంట రేణుక రవీందర్, బుర్ర నర్సింలు, వెంకటేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-కోహెడ

గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం కోహెడ మండల అధ్యక్షునిగా గర్రెపల్లి రవీందర్ గౌడ్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గర్రెపల్లిసాయితేజ గౌడ్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా గర్రపల్లి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ కుల హక్కుల సాధనలో భాగంగా జరిగే ఏ పోరాటమైన అందులో ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు గణగోని శ్రవణ్, అంజి గౌడ్, నంగునూర్ మండలం సాయి గౌడ్, చిన్నకోడూరు మండలం రాజేశ్ గౌడ్, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాంపూర్, గట్ల మల్యాల, అంక్షాపూర్, ఖాతా, ముండ్రాయి, రాజగోపాల్ పేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నంగునూరు మండలం ఉపాధ్యక్షులు రమేశ్, బాలయ్య, దాసరి కిషన్, తిప్పని రమేష శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్, పుల్లూరి రాజు, రంగు అశోక్ గౌడ్, బాలయ్య, బండరు రాజు, శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్యన బీటీ రోడ్డును నిర్మించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని పాత దొమ్మాట, కొత్త దొమ్మాట గ్రామాల మధ్యన బీటీ రోడ్డును నిర్మించి గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పాత దొమ్మాట గ్రామంలో బుధవారం పార్టీ గ్రామ శాఖ మహాసభ గుజ్జుక కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహాసభలో కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు, జెండాలు మారినా పాలకుల పరిపాలన విధానం ఒక్కటేనని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధే లక్ష్యంగా నిలదీసి పోరాడేది ఎర్రజెండా సీపీఐ(ఎం)ఏనని, నేడు అధికారంలో ఉన్న బూర్జువా పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించకుండా సమస్యల జోలికి వెళ్లకుండా పైపై మెరుగులతో కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు. గత అనేక ఏండ్లుగా రెండు గ్రామాల మధ్యన మట్టి రోడ్డు ఉండడం వల్ల వర్షాలకు పూర్తిగా గుంతల మాయమై వాహనాలు నడిచే పరిస్థితి లేదని, చిన్న వర్షానికి బురదమయం అయిపోతున్న ఈ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టి దీనిని బీటీ రోడ్డుగా మార్చాలని ఇందుకు సరిపడా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రోడ్డు మంజూరి చేయించే దానిలో అధికార కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టుదల వహించి నిధులు మంజూరి చేయించి పనులు ప్రారంభించాలన్నారు. అనంతరం పాతదొమ్మాట గ్రామ పార్టీ శాఖ నూతన కార్యదర్శిగా వంకాయల కనకయ్య, గ్రామ సోషల్ మీడియా బాధ్యునిగా గాలిపల్లి వెంకట్రాంరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, వంకాయల మైపాల్, రామగుల్ల శంకర్, డప్పు నరసింహులు, లింగాల నరసయ్య, ఒగ్గు నర్సింలు, లకుడమైన తిరుపతి, లింగాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించవద్దు

- రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమవుతాయి
- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు మోసం చేస్తుంది
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రాల్లోని వారి ధాన్యాన్ని విక్రయించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యలు కోరారు. బుధవారం మిరుదొడ్డి ,అక్బర్ పేట-భూంపల్లి మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు నేరుగా రైతు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల దళారులను ఆశ్రయించకుండా ముందస్తు జాగ్రత్త పాటించి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుంటే ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ఉంటుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం చెబుతూ రైతులను మోసం చేస్తుందని అన్నారు. గత పది రోజుల నుంచి వర్షాలు పడుతున్న కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన వారి ధాన్యం ఏ గ్రేడు రూ.2320, బి గ్రేడ్ రూ.2300 నియమించడం జరిగిందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని కోరారు. రైస్ మిల్లర్ రైతులని ఇబ్బంది పెట్టకుండా నేరుగా వచ్చిన ధాన్యాన్ని దించుకొని రైతులకు సకాలంలో డబ్బులు పడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, సివిల్ సప్లై డీఎం ప్రవీణ్, ఎంపీడీవో గణేష్ రెడ్డి ఏడీఎం దాకయ్య, సీసీలు బాలరాజు, దేవదాస్, శ్రీనివాస్, వివోఏలు మహేష్, మానస, బీఆర్ఎస్ నాయకులు సూకురి లింగం సుకూరు లింగం, తోట అంజిరెడ్డి, సల్లూరు మల్లేశం బాల నరసింహులు, తుమ్మల బాలరాజు, పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదు

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది నెలల కాలంలో రూ.50 కోట్ల నిధులను మంజూరు చేశారని అలాంటి మంత్రి పొన్నంను విమర్శించే అర్హత ప్రతిపక్షాలకు లేదని పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలకు రోడ్లు, విద్య, వైద్యం కోసం కృషి చేస్తున్న మంత్రిని విమర్శించడం సరైన చెర్య కాదన్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గత పదేండ్లు పదవిలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు చేసిన అభివృద్ధి ఏదో చూపించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇస్తానన్న రూ.2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను చివరి దశలో ఇవ్వకపోగా వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్దిదారులకు అందజేశరన్నారు. నియోజకవర్గ స్థాయి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తంగళ్లపల్లి గ్రామంలో రూ.180 కోట్లతో 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేయుటకు భూమి పూజ చేశారన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి నిధులు మంజూరు చేసి, మహిళలతో ప్రతి పాఠశాలలో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


బస్సుల ట్రిప్పుల సంఖ్యను పెంచాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని మెదక్ పార్లమెంటు సభ్యుడు మదవనేని రఘునందన్ రావు సూచించారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలసి ఆన్ లైన్ బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. బస్ స్టాప్ నుంచి ప్రధాన రోడ్డు పై కార్యకర్తతో కలసి నడుచుకుంటూ సభ్యత్వం నమోదు చేశారు. బస్సు స్టాప్ వద్ద ప్రయాణికుల తో మాట్లాడితే బస్సులు రావడం లేదని చెప్పితే వెంటనే సిద్దిపేట డిపో మేనేజర్ కు పోన్ చేసి ట్రిప్పులను పెంచాలని సూచించారు. ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని ఎంపీ తనిఖీ చేశారు. నిర్వహకుడు శ్రీనివాస్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాట విధంగా అందుకు సన్నద్ధం కావాలని అన్నారు. తన గెలుపు కోసం మీరు ఏ విధంగా కృషి చేశారో మీ గెలుపు కోసం నేను సహాయకరంగా ఉంటానని అన్నారు. వరి కోతలు మొదలై పది, పదిహేను రోజులు గడుస్తున్నా వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని కార్యకర్తలు తెలపడంతో డీఆర్డీఓ పీడీ, ఐకేపీ ఏపీఎంలతో ఫోన్లో మాట్లాడారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేసి, వడ్లు కొనుగోలు ప్రారంభించి రైతులకు ఇబ్బం దులు కాకుండా చూడాలని సూచించారు. పంచాయతీ రాజ్ డీఈతో ఫోన్‌లో మాట్లాడుతూ బీటీ రోడ్డు లేని గ్రామా లు ఉండకూడదని, పెండింగులో ఉన్న రోడ్లను కాంట్రా క్టర్ల తో మాట్లాడి తొందరగా పూర్తి చేయాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చౌడు చెర్ల వెంకట్రామిరెడ్డి, సీని యర్ నాయకులు చొప్పదండి విద్యాసాగర్, జిల్లా నాయకు లు వల్లపు రెడ్డి రజినీకర్ రెడ్డి, విభీషన్ రెడ్డి, పేరాల తిరుపతి రావు, పప్పు సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తుపాకుల నరేష్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సురక్ష బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను ప్రజలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీమేనేజర్ జలందర్ అన్నారు. భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని చందాపూర్ గ్రామంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం భాగంగా ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఏడాదికి రూ.20 చెల్లించి ఏడాదికి రెండు లక్షల ప్రమాద బీమా పొందడానికి అవకాశం వుందన్నా రు. 18 నుంచి 70 ఏండ్ల వరకు అర్హులు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 436 ఏడాదికి రూ.436 చెల్లించి రెండు లక్షల జీవిత బీమా పొందవచ్చని తెలిపారు. 18 నుంచి 50 ఏండ్ల వారు అర్హులు ఫిషింగ్ కాల్స్ ద్వారా సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్స్‌పై అవగాహన కల్పించారు. బ్యాంకు నుంచి ఎలాంటి ఓటీపీలు సీవీవీ నెంబర్లు అడిగే అవకాశం ఉండదని సూచించారు. ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భరత్ కుమార్, మాజీ సర్పంచ్ బొడ్డు నంసింహులు, బ్యాంకు మిత్రకుమార్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎనుముల శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ బీఎస్సీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోట పెంపు

నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాయలయంలో 2024 -2025 విద్య ఏడాదికి బీఎస్సీ నాలుగేండ్ల కోర్సుకు గాను సెల్ఫ్ ఫైనాన్స్ కోటాలో 34 సీట్లకు గాను 20 సీట్లను విశ్వవిద్యాలయం పెంచడం జరిగింది. మొత్తం సీట్ల 54 కు చేరింది. ప్రవేశ రుసుము నాలుగేండ్లకు గాను 9 లక్షల నుంచి 5 లక్షలకు తగించడం జరిగింది(.హాస్టల్, మెస్ ఛార్జ్ లు అదనం)ఈ పెరిగిన 20 సీట్లు మేజర్ల కాలేజ్ నందు భర్తీ చేస్తారు. 34సీట్లు రాజేంద్రనగర్ కాలేజ్ నందు భర్తీ చేస్తారు. కోర్స్ వివరాల కొరకు వెబ్ సెట్ లో, ఉమ్మడి కౌన్సిలింగ్ అప్లికేషన్ కొరకు వెబ్ సెట్ లను సందర్శించగలరు.

పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-మద్దూరు

పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. దూల్మిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామంలో జరిగిన ఆ పార్టీ శాఖ మహాసభలకు ముఖ్య అతిథి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, పెట్రోల్ ధరలు పెరగడంతో నిత్యవసర ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని అన్నారు. ఈ మధ్యకాలంలో మంచి నూనె ధర కిలో ప్యాకెట్‌కు రూ.40 పెరిగాయని వాపోయారు. పప్పులు, ఉల్లిగడ్డ, అల్లం ఎల్లి గడ్డ, కూరగాయలు నిత్యావసర వస్తువుల ధరలు అధికమయ్యాయని సామాన్యుడు కొనలేని స్థితి ఏర్పడుతుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే ప్రజా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బైరాన్ పల్లి గ్రామ సమస్యలపై పార్టీ ఐక్యంగా ప్రజలను ఏకం చేస్తూ పోరాటాలు నిర్వహిస్తామని పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. గ్రామంలో విపరీతంగా కోతులు ఉండడంతో రైతుల పంటలను పాడు చేస్తున్నాయని, గ్రామంలో కూరగాయలు పండించే పరిస్థితి లేదని కోతుల వల్ల నిత్యవసర వస్తువుల్లో భాగమైన కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రభుత్వం వెంటనే ఈ కోతుల భారి నుంచి రైతుల పంటలు కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్లు లేని కుటుంబాలు ఉన్నాయని నూతనంగా రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేదలందరికీ నిర్మించి ఇవ్వాలని, రేషన్ కార్డులు మంజూరు చేసి బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని, దొడ్డు, సన్నధాన్యము అని తేడా లేకుండా మార్కెట్కు వచ్చిన ధాన్యానికి బోనస్ క్వింటాలకు రూ.500 రైతులకు బోనస్‌గా అందించాలని, 60 ఏండ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయాలని మహిళా సంఘాల ద్వారా డ్వాక్రా మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు అందించాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ లింగాపూర్ బైరాన్ పల్లి చెక్ డ్యాం పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని బైరాన్ పల్లి నుంచి దూల్మిట్ట వెళ్లే దారిలో వాగు పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, బైరాన్ పల్లి బెక్కల్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిని పునర్నిర్మాణం చేయాలని తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఈ ఉద్యమాలకు ప్రజలు అండదండలు ఇవ్వాలని, సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో బైరాన్ పల్లి సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా భూషణమైన రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోషల్ మీడియా కన్వీనర్‌గా ఇట్ట పోయిన పోశెట్టిని ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో సీపీఐ(ఎం) మండల నాయకులు పోతిరెడ్డి రాజు, గ్రామ శాఖ నాయకులు నందన బోయిన కనకయ్య, సంపత్ యాదయ్య, కనక స్వామి, రవి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

- రాయపోలు ఏపీఎం ఆస కిషన్



నవతెలంగాణ-రాయపోల్

రైతులు వారు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని రాయపోల్ ఏపీఎం ఆస కిషన్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి, అనాజీపూర్, మంతూర్, కొత్తపల్లి, టెంకంపేట, లింగారెడ్డి పల్లి, ఆరేపల్లి, చిన్న మాసాన్ పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు అందరు ఆయా కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. మండల పరిధిలో మొత్తం 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొలాల వద్దనే ఆరాపెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. అధికారులు ధాన్యం తూకం వేసేటప్పుడు ఒక బస్తాకు 41 కిలోలు మాత్రమే కొనుగోలు చేయాలి అధికంగా తూకం వేసినట్లు తమ దృష్టికి వస్తే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధరను కేటాయించి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి, సీసీ రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, రాజిరెడ్డి, దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు కొంగరి దయాకర్, గ్రామ సమైక్య అధ్యక్షురాలు శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పశు గణన దోహదం

- అక్టోబర్ 25న శ్రీకారం చుట్టనున్న ప్రభుత్వం
- పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ రమేష్ బాబు



నవతెలంగాణ-గజ్వేల్

పశు సంపద ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుగణన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ పాడి పశుసంవర్ధక శాఖ చర్యలు తీసుకుంటుండగా, ఈనెల 25వ తేదీ నుంచి ఇందుకు కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. గజ్వేల్ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పశుగణనలో భాగంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు, గుర్రాలు, కుక్కలు, పిల్లులు తదితర 16 రకాల పెంపుడు జంతువుల వివరాలు సేకరించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ 4 నెలలపాటు కొనసాగనుండగా, గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో తమ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించి డిజిటలీకరణ చేయనున్న ట్లు తెలిపారు. ముఖ్యంగా పశు సంపద రంగం మెరుగుపడుటకు, దేశ స్థూల జాతీయోత్పత్తికి సహకారం, వ్యూహాల రూపకల్పనకు పశుగణన ఎంతో దోహదపడుతుందని చెప్పారు. అయితే పశువుల జనాభా (పెంపుడు జంతువులు, కోళ్ళు పక్షులు) వాటి జాతి, లింగం, వయస్సు వివరాలు సేకరించనుండగా, దేశవ్యాప్తంగా సమగ్ర డేటాను సేకరించి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యల కోసం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని అన్నారు. కాగా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో తమ సిబ్బంది మీనా, హాజీ, గ్రామీణ ప్రాంతాల్లో తమ పశు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించనుండగా, ఇందుకు సహకరించాలని వివరించారు.

కార్యదర్శులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

- గౌరవ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పంచాయతీ కార్యదర్శులు తమ విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. బుధవారం దుబ్బాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో దుబ్బాక మిరుదొడ్డి, దౌల్తాబాద్, తొగుట మండల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరాను సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అలాగే ఇంటి పనులను సకాలంలో వసూ లు చేయాలన్నారు. గృహ నిర్మాణ అనుమతుల్లో జాప్యం వహించరాదన్నారు. ప్రజలకు గ్రామాల్లో ఎలాంటి సమస్య లు వచ్చినా కార్యదర్శులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని అన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ మల్లికార్జున్ రెడ్డి, దుబ్బాక ఎంపీడీవో భాస్కర శర్మ, ఆయా మండలాల ఎంపీఓలు నరేందర్ రెడ్డి, జహీరుద్దీన్, గఫూర్ కాద్రి, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

- దళారులను నమ్మొద్దు
- పీఏసీఎస్ చైర్మెన్ చింతల శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని మిట్టపల్లి పీఏసీఎస్ చైర్మెన్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్ముకుంటే ఏటువంటి అవకతవకలకు అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాడి మానిటరింగ్ అధికారి అమృతసేనారెడ్డి, వంగ దుర్గారెడ్డి, పయ్యావుల రాములు, ఐలయ్య, జేపీ యాదవ్, ఎర్రబోలు రాములు, పీఏసీఎస్ సిబ్బంది, పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన కర్రోల్ల చరణ్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కర్రోళ్ల చరణ్ రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కర్రోళ్ల చరణ్ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టులో స్థానం పొందారు. తదుపరి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు చరణ్ ఎంపిక అయినట్లు బుధవారం ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా చరణ్ ను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది అభినందించారు.



సర్కార్ ది హడావిడే తప్ప వడ్లు కొంటలే



- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక

వరి కోతలు ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభమే కాలేదు.అప్పుడే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం విడ్డూరంగా ఉంది. రైస్ మిల్లుల్ని కేటాయించ లేదు. రాష్ట్ర సర్కార్‌ది హడావిడే తప్ప వడ్లు కొనడం లేదని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటికే అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్, ధర్మాజీపేట వార్డుల్లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే.రమేష్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, దివిటి కనకయ్య, బత్తుల స్వామి, పీఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్, మెప్మా సీఈవో రేణుక, ఆర్పీలు, బీఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

5

గురువారం | 24 అక్టోబర్ 2024 | www.navatelangana.com

సహకారం అందిస్తాం.. మార్కెటింగ్ చేయండి



- జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మంచి క్వాలిటీతో తయారు చేస్తున్న వస్తువులను టీ హబ్ ను సంప్రదించి ప్రత్యేక వెబ్సైట్ ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ మార్కెటింగ్ చేయాలని అవసరమైన సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామైక సంఘం అరుంధతి ఎస్‌హెచ్‌జీ ఇండస్ట్రీస్ ద్వారా తయారు చేస్తున్న నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్, బఫ్ ప్లేట్స్ తయారీ, టైలరింగ్ యూనిట్లను పరిశీలించారు. నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్ తయారీ బాగుందని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ హాస్టళ్లకు, ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫామ్‌లను ఇక్కడ నుంచి కుట్టి ఇచ్చామని ఇండస్ట్రీ నిర్వాహకులు కనకతార జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫార్మ్ కుట్టినందుకు సంబంధిత శాఖల నుంచి రావాల్సిన పెండింగ్ బిల్స్ త్వరగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి



- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థుల్లో శృజనాత్మకతను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్, జెడ్పీ బాలికల హైస్కూల్‌లోని సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. ప్రయోగాత్మక విద్య బోధన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌లలో అన్ని అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించి పాఠ్యాంశాలకు అనుగుణంగా ప్రయత్నికంగా విద్యార్థులకు బోధన చేయాలని బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డికి సూచించారు. బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ల్యాబ్ త్వరగా ఏర్పాటు చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ జూనియర్ కళాశాల మిరుదొడ్డి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల చిన్న కోడూరుకు బదిలీపై వెళ్లిన ప్రిన్సిపల్ కే .శ్రీనివాస్, జి.సతీష్ ఎకనామిక్స్ లెక్చరర్‌కు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారికి శాలువతో సన్మానం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మీరుదొడ్డికి బదిలీపై వచ్చిన ప్రిన్సిపల్ శారద మేడం, కరుణ మేడం ఎకనామిక్స్ లెక్చరర్, జూనియర్ అసిస్టెంట్ బాబాలకు స్వాగతం చెబుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి యొక్క అనుభవాలను మంచితనాన్ని గుర్తుకు చేసుకున్నారు

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మండల పరిధిలోని తిమ్మాపూర్ ప్రభుత్వున్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రన్నర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో శ్రీనివాస్ రెడ్డి హాజరై సుమారు 22 మంది విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జోగు ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు పెంటయ్య, మల్లికార్జున్, బోధన సిబ్బంది, పాల్గొన్నారు

లింగాపూర్ గ్రామంలో యువతి అదృశ్యం

నవతెలంగాణ-తొగుట



యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని లింగాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. తొగుట ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన చిలువేరు వెంకటలక్ష్మి- శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు సంతానం ఉన్నారు. వారి చిన్న కుమార్తె చిలివేరి శ్రావని మంగళవారం ఉదయం 10 గంటలకు తల్లి వెంకటలక్ష్మి కూలీ పనికి వెళ్ళినప్పుడు ఇంట్లోనే ఉన్నది. తల్లి సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వచ్చిన తరువాత ఇంటిలో చూడగా శ్రావణి కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇంటి వద్ద వెతకగా శ్రావణి ఆచూకీ లభించలేదని తెలిపారు. శ్రావణి ఎత్తు 4.8 అంగుళాలు, రంగు చమానచాయ, గుండ్రని మొఖం కలిగి ఉందని తెలిపారు. శ్రావణి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మహ్మదపూర్, మడత గ్రామల్లో ఇటీవల మరణించిన సీపీఐ సినియర్ నాయకులు పిట్టల రాములు, మారు పాక పెద్ద కనకయ్య కుటుంబాలను బుధవారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం వలే అన్యాయం చెయొద్దు

- బేగంపేటలో డబుల్ ఇండ్ల బాధితుల విజ్ఞప్తి
- నిరుపేదలకు ఇండ్ల స్థలాల కేటాయించాలని విన్నపం

నవతెలంగాణ-బెజ్జంకి

డబుల్ ఇండ్ల స్థలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అధికారులు యత్నిస్తున్నారని, గత ప్రభుత్వం మాదిరిగా మాకు అన్యాయం చెయొద్దని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు నిరుపేదలు విజ్ఞప్తి చేస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో డబుల్ ఇండ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేసిన స్థలాన్ని స్థానికులు సందర్శించి వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు యత్నాన్ని వ్యతిరేకించారు. డబుల్ ఇండ్లకు కేటాయించిన స్థలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని విన్నవిస్తున్నారు.

మహిళా కళాశాలలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ శిరీష విద్యార్థినీలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జీవన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థి దశలోనే ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో మెరుగైన ఫలితాలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్యాము, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణ దేవి, లయన్స్ క్లబ్ బాధ్యులు జోజి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ఎంపిక చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ అందని ద్రాక్షగా మారాయని గత 25 ఏండ్లుగా కాలయాపన చేస్తూ రావడం జరుగుతుందని, కాబట్టి అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితం సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వడం జరిగిందని వాటిని కులగొట్టి మరల అదే స్థలంలో జి ప్లస్ టు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం జరిగిందని కానీ ఇండ్లు మాత్రం ప్రజలకు ఇవ్వడం లేదని అన్నారు. గజ్వేల్ పట్టణ వాసులకు ఇవ్వాల్సిన బెడ్ రూమ్ ఇండ్లలో ముంపు గ్రామాల బాధితులు ఉన్నారని స్థానికంగా ఎంపిక చేసిన జాబితా కూడా అసమగ్రంగా ఉందని చాలామంది ఇల్లు లేని పేదలకు ఆ జాబితాలో పేర్లు దక్కలేదని అన్నారు. జాబితా ఎంపిక చేసి ప్రజల మధ్య గత ప్రభుత్వం కొట్లాట పెట్టారన్నారు. సీపీఐ(ఎం) పార్టీ డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి జిల్లా ఇన్చార్జి మంత్రి గృహ నిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ సమగ్రంగా సర్వే చేసి డబల్ బెడ్ రూమ్ ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలతో ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలపడం జరిగిందని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు దాటిన ఇంతవరకు సర్వేకు రాలేదని లబ్దిదారులు ఎంపిక పారదర్శకంగా జరగాలని పేదలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. వెంటనే సర్వే ప్రారంభించి అర్హులందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, మనోజ్ కుమార్, నరసింహులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు సర్వసాధారణం

- దౌల్తాబాద్ విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు



నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమే వారి సర్వీసులో అనేక ప్రాంతాల్లో పని చేయాల్సివస్తుందని దౌల్తాబాద్ విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలలో ఘన సన్మానం చేసి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో రవి, శ్రీనివాస్, విష్ణువర్ధన్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు ఉద్యోగ బదిలీల్లో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. వారు ఎక్కడ పని చేసిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని పని చేసే పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు రవి, శ్రీనివాస్, విష్ణువర్ధన్ మాట్లాడుతూ శేరిపల్లి పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉందని ఉపాధ్యాయ బృందం అన్నదమ్ము లలాగా కలిసిమెలిసి పనిచేయడం జరిగిందన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. విద్యార్థులకు వినయ విధేయత కూడిన విద్యాబుద్ధులు చెప్పి వారి ఎదుగుదలకు కృషి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమల, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించాలి

- ధర్నా చేసిన నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విద్యార్థులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.3 వేల కోట్లను ఫీజు రీయంబర్స్మెంట్‌ను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. తక్షణమే విద్యార్థుల కు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవోక వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు కన్నోజు చొక్కా చారి, బీసీ నాయకులు వరియోగుల అనంతస్వామి, పోలోజు రాజేందర్, మునిగంటి శంకర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఈనెల 25న భద్రాచలంలో మొదలై 38 రోజులు చేపట్టే మాలల మహా పాదయాత్ర కరపత్రాన్ని బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను విడదీసే కుట్రలో రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలో భాగమే ఎస్సీ వర్గీకరణ అంశమని అన్నారు. దానిని తిప్పి కొట్టి దళితులంతా కలిసే ఉండి రాజ్యాధికారం వైపున అడుగులు వేయాలనే ప్రయత్నంలో భాగమే మాలల మహాపాద యాత్ర చేపడుతున్నామని అన్నారు. ఈ పాదయాత్ర డిసెంబర్ 1న రవీంద్రభారతిలో ఉంటుంది. కావున మాలలు మాల అనుబంధ కులాలు ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్, నియోజకవర్గ మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు హరీష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి బందెల హరీష్ బాబు, అక్కన్నపేట మండల కన్వీనర్స్ గిరిమల్ల గిరి ప్రసాద్, కామాద్రి రాజశేఖర్, మైల రామ్, గిరిమల్ల వంశీ, బూరుగు శ్రీకాంత్, సుంకే హరి, పంతగాని శివశంకర్ పాల్గొన్నారు.

నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- డీసీపీని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్



నవతెలంగాణ-మిరుదొడ్డి

దళిత బాలిక పై లైంగిక దాడి పాల్పడ్డ నిందితుడి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పేట్ బషీరాబాద్ డీసీపీ కోటిరెడ్డిని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. సైబారబాద్ పోలీస్ కమిషనరెట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషను పరిధిలోని బౌరంపేటకు చెందిన దళిత బాలిక పై స్థానిక కార్పోరేటర్ దగ్గర డ్రైవర్‌గా పని చెస్తున్న యోగి అనె దుర్మార్గుడు దసరా పండుగ నాడు ఒకసారి,ఈ నెల 19 నాడు మరొసారి లైంగిక దాడి గురైన బాధితురాలుని బుధవారం కూకట్‌పల్లిలో ప్రయివేట్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా చైర్మెన్ డీసీపీకి ఫోన్ చేసి బాలిక పై జరిగిన లైంగిక దాడి సంఘటన పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫొన్‌లో ఆదేశించారు. బాధితురాలు వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులతో చైర్మెన్ అరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, రాజు శివ తదితరులు, పాల్గొన్నారు.

11 కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం



నవతెలంగాణ-గజ్వేల్

శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద బుధవారం భక్తులు లిఖించిన 11కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. సంసార సాగరంలో మునిగి తేలుతూ అనుకోకుండా కష్టాల తుపాను రేగి మునిగిపోతున్న జీవిత నౌకను లేవనెత్తి ఆదుకొని గట్టుకు చేర్చే ఏకైక సులభసాధనము శ్రీరామనామం ఒకటే అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం

- డ్యూటీ సమయంలో ప్రయివేట్ ఆసుపత్రిలో విధులు
- రోగుల ఆరోపణలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీరోజూ ఉదయం 9గంటల నుంచి వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే రోగుల చికిత్స కోసం ఓపీ సేవలు నిర్వహిస్తుంటారు. కాగా ఓపీ సమయంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బుధవారం పేషంట్లను వదిలి మరోచోట ప్రయివేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహించేందుకు వెళ్లిందని రోగులు ఆరోపించారు. సుమారు అరగంట పాటు వేచి ఉన్న రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని సిబ్బంది సమాచారం ఇవ్వడంతో డ్యూటీ డాక్టర్ తిరిగి విధులకు హాజరై రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు మండిపడ్డారు. గతంలో సైతం పలుమార్లు డ్యూటీ డాక్టర్లు రోగులను వదిలి ప్రయివేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్నారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల తీరు మారడం లేదని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ సమయంలో రోగులను వదిలి తమ ప్రయివేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

రోగుల పట్ల డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో రోగులకు ఓపి సేవలు అందించాల్సిన సమయంలో రోగులను వదిలి మరో ప్రయివేట్ ఆసుపత్రిలో డ్యూటీలు చేస్తున్నారు. రోగులను వదిలి బయటకు వెళ్తున్నారని ఫిర్యాదు చేసినప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల తీరు మారడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.



-రామగళ్ల నరేష్ సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, చేర్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట నేషనల్ కాంగ్రెస్ వారియర్ అధ్యక్షులు గజబింకార్ అశోకుని ఆయన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎంత కష్టపడితే అంత ఫలితం ఉంటుందని, ఎవరు కూడా పదవులు రాలేదని ఆందోళనకు గురి కావద్దన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ నవాజ్ ఈ పదవి ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా నేషనల్ అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించి బాధ్యతలు అప్పగించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష పదవికి తగిన స్థాయిలో న్యాయం చేస్తాన న్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ నాపైన నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించడంతో నాపై మరింత విశ్వాసం పెరిగిందని, జిల్లాస్థాయిలో పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆయా మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోళ్లు చేపట్టిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఏపీఎం నాయిని కృష్ణా రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలోని చిట్టాపూర్, ఏనగుర్తి, తాళ్లపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సీసీలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీబ్యాగులు, లారీ, హమాలీల కొరత లేకుండా చూస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, వీవోలు, రైతులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపూర్, అచ్చుమాయపల్లి, పరశురాం నగర్, చీకోడ్ గ్రామాల్లో



ప్రభుత్వం నిర్వహిస్తోన్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీడీఓ భాస్కర శర్మ సూచించారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్, అచ్చుమాయపల్లి, పరశురాం నగర్, చీకోడ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్ని పంచాయతీ కార్యదర్శులు, సిసీలు సీహెచ్. పర్శరాములు, టీ.పర్శరాములు, భాగ్యలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ క్వింటాల్ ధాన్యానికి రూ.2320 లను ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. సన్న వడ్లకు అదనంగా మరో రూ.500లు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో వీవోలు బండ రేణుక, కనకరాజు, రవి వివోఓబిలు, హమాలీ కార్మికులు, రైతులు ఉన్నారు

పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

- స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి
- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని,పేద విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.8వేల కోట్లకు పైగా పెండింగ్ ఫీజులు విడుదల చెయ్యాలన్నారు. ఫీజులు విడుదల చేయకపోవడంతో ప్రయివేట్ కళాశాలల, యాజమాన్యాలు విద్యార్థుల వద్ద టీసి, మేమొల కొరకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు చెస్తున్న కళాశాలలపై చర్యలుతీసుకోవాలన్నారు. పెండింగ్ రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద విద్యార్థులకు విద్యను, దూరం చేయడమే సంకేతమే అన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్ని తక్షణమే పరిష్కరించేలా కార్యదర్శులు పనిచేయాలి

- డీపీఓ దేవకీదేవి



నవతెలంగాణ-దుబ్బాక

గ్రామాల్లో నెలకొన్న సమస్యల్ని తక్షణమే పరిష్కరించేలా పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని సిద్ధిపేట జిల్లా పంచాయితీ శాఖ అధికారిణి (డీపీఓ) దేవకీదేవి అన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పన, పన్నుల వసూళ్లలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, తోగుట మండలాల పంచాయతీ కార్యదర్శు లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో సక్రమంగా పారిశుధ్య నిర్వహణ చేసి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎల్‌పీఓ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ, ఎంపీఓలు నరేందర్ రెడ్డి, జహీరుద్దీన్, గఫూర్ ఖాద్రి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకొని గిట్టుబాటు ధర పొందాలని ఏపీ ఎమ్ దాకయ్య అన్నారు. బుధవారం అక్బురుపెట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి, మల్లుపల్లి అందే, కొండాపూర్ వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల వద్దనే అరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్, బాలరాజు దేవదాస్ బీజేపీ జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి, చిన్న నరసింహారెడ్డి, మిరుదొడ్డి పీఏసీఎస్ కోపరేటివ్ డైరెక్టర్ ఈరమైన నర్సింలు, వివో అధ్యక్షురాలు అశ్విని, బాలమని సీఏలు వినోద, శైలజ, ఐకేపీ సిబ్బంది, గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.